# వినపడని పాట

శ్రీనివాస

★

ఇంతకీ అసలు సరోజ సరోజే. భాను భానే ఒకటి ఉత్తరధృవం. రెండోది దక్షిణధృవం అసలు వీళ్ళిద్దరికీ పోల్చటమనేదే తెలివితక్కువ. ఎందుకంటే సరోజకి లోకంతోనే సంబంధం లేదు. నాతోతప్ప భానుకి నేనుతప్ప లోకంలో జరిగే సంగతులన్నీ కావాలి- నేననుకున్నట్టు చెప్పాల్సొస్తే అసలు భాను చూపుల్లోనే ఏదో గర్వం వున్నట్టు కనబడుతుంది. తను మహా అందంగా వున్నాననేమో. ఆమాటకొస్తే సరోజ ముందు ఎందుకూ పనికిరాదు. (ఈ మాట ఎంతో కష్టంమీద అంటున్నా ఎందుకంటే ఈ మధ్య భానుమీద కోపం వస్తున్నది నావంక చూడక పోవడంచేత) సరోజ నావంకచూసిన చూపుల్లో దివ్యత్వం గోచరిస్తుంది. భాను చూపులు చాలా కఠినంగా కనుపిస్తాయి. ఈ కిష్టుడు నావంక అదే పనిగా చూస్తాడేమో అనేమో! మరి నేను సరోజ వంక చూడలే! ఈ అమ్మాయివంక చూస్తే ఏం కొంపమునిగిందో! అదే వాళ్ళిద్దరికీ భేదం.

సరోజ అసలు నాకోసమే బ్రతుకుతూందేమో అనిపిస్తుంది. ఆమె చూచే చూపుల్లోనే అది వ్యోతకమవుతుంది. నాకోసం గాకుంటే నిమిష మాలస్యమవకుండా సాయంత్రం అయిదుయిరవై కల్లా గేటుదగ్గరకొచ్చి ఎందుకు నిలబడుతుంది? ఆఖరికి గుడికిపోయేటప్పుడుకూడా అధమం రెండు సార్లయినా నవ్వుతూన్న కళ్ళతో పలకరిస్తుంది. ఇలా ఆ అమ్మాయి హృదయం నాకోసం. ఎందు కొరాట పడుతూందో- పోనీ అంతొద్దు- అంత అందమైన ఆ అమ్మాయి నామీద ఆమాత్రం శ్రద్ధ ఎందుకు తీసుకుంటూందో నాకర్థం కాటం లేదు. నేనేమీ బాగుండనని నా ఉద్దేశం. కానీ మా మల్లాయీ, వెంకట్రావూ నామాటల్నిచూసి నన్నో పిచ్చాడికింద కట్టారు. నేను బావుంటానుట. తీర్చి దిద్దిన కనుముక్కుల తీరే అందం కాదు. ముఖంలో ఛారమ్ అనేది ఒకటుంటుంది అంటారువాళ్ళు. మల్లిగాడు చెప్పేది నిజమేమోనని పిస్తుంది. ఎందుకంటే అవతల వాడేమనుకుంటాడో అనే జాగ్రతతో ముఖ పొగడ్తలుగా మాట్లాడే స్నేహం కాదు మాది. చివరికి నేను నిర్ధారణ చేసికొంది ఏమిటయ్యా అంటే భానుకి కలిగిన వూహే సరోజకికూడా కలిగిందేమోనని నాలో ఏదో ఆకర్షించి వుంటుందా అమ్మాయిని. ఆ అమ్మాయి చూపులే అందుకు నిదర్శనం. వాటిని నేను కవినికాను కనుక సరియైన మాటలతో వర్ణించలేను. బహుశా నేను బొమ్మలుబాగా వేస్తానని తెలుసునేమో! అయివుండదు. ఎందుకంటే నా పేరే సరిగ్గా తెలుసునో లేదో అనుమానం నాకు.

నాకు సరోజ అంతదూరంలో వస్తున్నట్టు కనబడ్డదంటే ఒళ్ళు పులకరించి పోతుంది. ఆ ఆనందంలో గుండెవేగం ఎక్కువయి కాళ్ళు వణికేనంత పర్యంతం జరుగుతుంది. నోటంతట మాట రాబుద్ధెయ్యదు. ఆఅమ్మాయిని చూడ్డంలో వున్న అంతులేని ఆనందంతొక్క అందం ఆ నిశ్శబ్దతలో మరింత ఎక్కువై నట్టనిపిస్తుంది. మా యిద్దరి చూపులూ చాలసార్లు కలుసుకున్నాయి. అన్నిసార్లూ తల వంచుతుంది, సిగ్గుతో

ఇహ భాను విషయం చెప్పనా. ఈ మధ్య ఆ అమ్మాయి వాటం నాకేం నచ్చటంలే. ఏదో ఓమాటు వస్తుంది. చూస్తుంది సీరియస్‌గా. తల

మెడలోకి దింపుకుని వెళ్ళిపోతుంది. ఆఖరికి నేను చూస్తున్నానో లేదో కూడ గమనించకుండా. నాకు నిజంగా తల కొట్టినట్టు అయేది. ఆ మధ్య మా సీతతో అన్నదట కూడాను. 'మీ కిష్టుడిని చూస్తే నాకు వళ్ళుమంట' అని. ఇదివరకు భానుని చూస్తే నాకు మాచెడ్డ యిష్టం. ఆ అమ్మాయంటే పిచ్చే నాకు! కానీ మా అక్కయ్యతో ఆ మాటన్న తరువాత నాకు ఏడుపూ, కోపం ఛర్రుమని వచ్చాయి. ఏమమ్మా అంత గర్వం? మహాఅయితే తన వంక చూడడమేగా నా తప్పు- అసలు తప్పును కుంటేమరి సరోజవంక మాత్రం చూడలే? నాకు తెలిసినంతమటుకూ చూపుల్లోకూడా భేదాలు లేవనుకుంటా. అసలు మగ్రాళ్ళకి అమ్మాయిలని చూసే చూపుల్లో భేధాలుండవు. మరెందుకో ఈ భానమ్మగారికింత పొగరు. ఈమాటు మా అక్కయ్యతో కనబడాలి. 'ఫోర్తుఫారం రెండోఏడు చదువుతున్న నీకూ యింటరు చదువుతున్న మా అక్కయ్యకీ స్నేహం ఏమిటి' అని కేకలేస్తా, అందుకనే సరోజకీ భానుకీ సహస్రతేడా వుందని అన్నా.


*　　*　　*

ఆ తరువాత జరిగిన సంఘటనే నా అభిప్రాయాన్ని అటుదిటుగా మార్చింది.

నాలుగయిదు రోజుల్నించి సరోజ కనబడలేదు. ఆ రోజు దీపావళి ఓ మాంచి గ్రీటిగుకార్డు వేశాం సరోజకిద్దామని. పొద్దున్న బుచ్చిగాడింటికెళ్ళా. లోపల భోంచేస్తున్నాడంటే వాల్లో కూచుని కాయితాలు సవరిస్తున్నా. దాంట్లో అందమైన శుభలేఖ కనబడింది. తీసి చూద్దును కదా సరోజకి నిన్న రాత్రిట- పెళ్ళిట- వాళ్ళ వూళ్ళో- నాకేంచెయ్యాలో తోచలే. నోటంబట మాట పెగిలిరాలే. అలాగే అది చేత్తో బట్టుకుని అలా కూచుండిపోయా. ఇంతలో చేయి తుడుచుకుని లేస్తూ అశోకాపాట్లం చూసి నోట్లో విదుపుకుంటూ లోపల్నించి వచ్చాడు బుచ్చిగాడు- నా వాటం చూచి శుభలేఖ చూపిస్తూ "చూశావురా అబ్బాయి—మీ సరోజే—పెళ్ళి" అన్నాడు చిన్నగా యికిలిస్తూ. అయిదు రోజుల్నించి ఈ వూళ్ళో కనపడకపోడానికి కారణమర్థమయింది.


లేనినవ్వు తెచ్చిపెట్టుకుని "మంచిదేగా" అన్నా వాడితో. కానీ సరోజ నాకింత ద్రోహం చేస్తుందని నే ననలనుకోలా. ఆపూటలేక ఆ సాయంత్రం పిల్లాడిలా వెక్కి వెక్కి ఏడ్చా అది సీనుకొక్కడికే తెలుసు. నే నంటే వాడి పంచప్రాణాలూను. నాకు చాల ధైర్యం చెప్పాడు. అయిపోయిందేదో అయిపోయిందన్నాడు.

## కొత్తరకం నాటకం.



"ఏమిటిరా? లోపల ఏం జరుగుతోంది? సర్కస్సా? నాటకమా?"

"ఇదేదో కొత్తరకం నాటకం లాగుందిరా! పోర్షన్ కంఠతారాదు కాబోలు - చదివేస్తున్నారు-ఓట్లు-ఓట్లు అంటూ ఒక బేముక్కతో పాట పాడుతున్నారు!"



"నా చిన్నతనం యీ ఊళ్లోనే గడిపాను— అప్పుడు ఎన్నో మేడలు- ఇళ్లూ వాకిళ్లూ ఉండేవి చిరకాలానికి చూద్దామని వస్తే అంతా అయోమయంగా ఉంది— నేను యిప్పుడు ఏదేశంలో ఉన్నాను బాబూ?"

"మీరు వచ్చి ఆంధ్రదేశంలోని ప్రసిద్ధ మున్సిపాలిటీ పట్టణంమధ్యంలోనే ఉన్నారు— దురాక్రమణ చట్టంక్రింద ఆ పాత ఇళ్లూ మేడలూ అన్నీ తొలగించి పురపాలకవర్గం స్వయంగా నవీన పద్ధతుల్లో అంతా కలపతోనే పట్టణాన్ని పునర్నిర్మాణం చేసింది."

---

నా ఆశ్చర్యం ఏమిటంటే సరోజ పాతరోజు అన్నీ ఎలా మరచిపోయిందని. బహుశా యీ పెళ్ళికి తప్పుకొని వుండదు. చుట్టూవున్న వారే ఎంతో కష్టమీద తప్పించివుంటారు— కానీ ఏమో ఎలాచెప్పగలం! సరోజే తప్పుకున్నదేమో కలెక్టరుగారబ్బాయని. ఏదెలాగయినా కానీ— సరోజ యిప్పుడింకొకరి భార్య.

భాను మామూలు ధోరణిలోనే వున్నది. సరోజ జ్ఞాపకం వస్తున్నప్పుడల్లా భానుకూడా జ్ఞాపకం వస్తుంది. ఒకప్పుడు భానుకంటే సరోజకే ఎక్కువ ప్రాముఖ్యతయిచ్చా. కానీ యిప్పుడు భానే ముఖ్యస్థానం ఆక్రమించుకుంది. బహుశా యిది సరోజ నాకు చేసిన ద్రోహం—ద్రోహం అనకూడదు గానీ నాకంతే-నన్నంత గాఢప్రేమించి ఎదురుచూసిన సరోజ నాకొక్కటుంగా పోయింది కనుకనేమో...

కానీ భాను పద్ధతి భరించలేకుండావున్నా. ఎప్పుడు నీకంబట్టా ముఖం ముడుచుకుంటుంది. అసలు కిష్టుడు అని ఒకమనిషి వున్నాడని లెఖ్ఖచేయకుండా తక్కినరోజులమీదపోయేదే ఇవం లాగ నన్ను గమనించినా అంత బాధపడేవాడిని కాను నేను కనపడేసరికి ఆ ముడుచుకోడం నాకే కష్టం.

మా అక్కయ్యతో వున్నప్పుడు బలే హుషారుగా గంతులేస్తుంది. నన్ను చూడగానే దుడదుడ మా అక్కయ్య దగ్గరకొదులుతుంది. అక్కడనించి ఏదో వెక్కిరింపు చూపుల్తో చూస్తుంది.

ఎవరో చెప్పారు. కాలేజీలోకూడా బలే అల్లరి చేస్తుందిట ప్రతివాళ్ళనీ ఏడిపిస్తుందట. ఎవరంటేనూ లెఖ్ఖచెయ్యదట. అసలా అమ్మాయి గుణమేఅంత. అది నాకిష్టమే కానీ ఆ లెఖ్ఖ చేయకపోటం నామీద కొచ్చేప్పటికి నాకు చాలా ఉడుకుమోత్తనం వచ్చింది.

కానీ మొన్న మా అక్కయ్య మాటల్ని విన్నతరువాత చెప్పలేని ఆశ్చర్యం వేసింది. భానంటే భానే అని అప్పుడనుకున్నా. కానీ యీసారి యితరకులా కాదు. భాను నాకు చాలా ప్రియమైనదయింది.

భానుకీమధ్య పెళ్ళి సంబంధాలు వచ్చినైట. ఏమీవద్దని మొండిపట్టు పట్టిందట ఈ విషయం లోనే తెలిసొచ్చింది నాకూ, ప్రపంచానికి నేనంటే భానుకెంతిష్టమోనని. ఆఖరికి సరోజ కూడా అనుండదు భానన్నమాట. అమ్మో చాలు నాజీవితానికి. ఆ మాట చెప్పేందుకు చాలా సిగ్గుగావుంది. చెప్పమంటారా?

భాను వాళ్ళమ్మతో అందట "నేను కిష్టుడిని తప్ప జన్మలో యింకెవరినీ పెళ్ళిచేసుకోనని,